


సొగసైన, తేజోవంతమైన
కేశాభివృద్ధికి

**గుణ తలనూనె**

తల వెంట్రుకలు రాలుట, రాగిరంగుకు మారుట, లేత్రాయపు నెరపు నివారించును. ప్రతి దినము తలకు రాచుకొన్నచో తల వెంట్రుకలు నల్లగా నిగనిగలాడుతూ ఒత్తుగా, పొడవుగా పెరుగుతాయి తల దురద, చుండ్రు, తల గోకినచో చర్మం ఊడుట తగ్గును.

**స్త్రీ పురుషులచేత మెప్పొంది వాతందుతున్నది.**

## నవశక్తి వైద్యశాల

**P.B.NO.7, సేలం-636001**
తమిళనాడు

ఇప్పుడు అన్ని మెడికల్స్, పచారి కొట్లలోను, జనరల్ షాపులలోను దొరుకును.

**డీలర్లు**

1) వెంకటరమణ మెడికల్స్, నేతాజీరోడ్ తిరుపతి.
2) పుట్ట రంగయ్యశెట్టి సన్స్, 13/351, మునిరావు స్ట్రీట్, కడప
3) రమేష్‌కుమార్ ఏజన్సీస్, 3-12-20, అప్ స్టైయిర్స్, ట్రంకురోడ్డు, కావలి నెల్లూరుజిల్లా
4) అరుణ ఏజన్సీ, Behind Municif Court, కావలి.
5) ప్రసాద్ స్టోర్స్, కె.జి.సర్కిల్, బెంగుళూరు.
6) యస్.యస్.ఏజెన్సీస్, కొశొట్టివీధి, మద్రాసు.
7) యస్.రిచ్ ఎంటర్‌ప్రైజెస్ 39-1-61 Opp SBI, లబ్బిపేట విజయవాడ-10
8) తిరుమల మెడికల్ హాల్, మలక్‌పేట, హైదరాబాద్.
9) ఎంపైర్ మెడికల్స్ లాలాపేట, గుంటూరు


ఆదివారం కావడం వల్ల వంటింట్లోంచి కాదంబరి చేసే చప్పుళ్ళకి ఎపుడో మెళుకువ వచ్చినా అలా బద్ధకంగా పడుకుని వున్నాడు ప్రభాత్.

కాదంబరి పనిచేసే బ్యాంక్‌కి శనివారం సెలవు, ఆదివారం హాఫ్‌డే కావడంతో ఆమె పొద్దున్నే లేచి ఇంటి పనుల్లో నిమగ్నమైంది. ఆ శబ్దాలతో పాటు ఆమె చాలా చిరాగ్గా వుందనేందుకు నిదర్శనంగా వంటింట్లోంచి చిటపటలు విన్పిస్తున్నాయి. క్రితం రోజు పనిమనిషి దుమ్మా కొట్టిందని గుర్తొచ్చిందతనికి ఇంతలో కాలింగ్ బెల్ మోగింది.

"వచ్చింది మహాతల్లి!" బెడ్‌రూమ్ పక్క నుంచి విసురుగా వెళ్ళింది కాదంబరి.

"నిన్న రాలేదు సరే... ఇవాళేమొచ్చింది. ఇంత లేటుగా వచ్చావ్? మేం మా ఉద్యోగాలు చేసుకోవాలా వద్దా?" తలుపు తెరుస్తూనే మండిపడింది పని మనిషి మీద.

"ఏం చేసేదమ్మా... పిల్లోడికి ప్రాణం మీదికొచ్చింది. నాల్రోల్నుంచి గుంటోడికి ఇరోచవాలని చెప్పినా గదమ్మా... నిన్న పొద్దున్న కళ్ళు తేలేసినాడు... అప్పటికప్పుడు గవర్మెంటాసుపత్రికి తీస్కపోయినాం. రాత్రంతా ఆడనే వుండాం. ఇయాల పొద్దున్న ఇంక పర్వాలేదన్చెప్పి ఇడిసిపెట్టే, ఆణ్ణి మాయవ్వ ఇంటికాడ సూస్తావుండమన్చెప్పి, మీకు లేటైపోద్దని పరిగెత్తు కొచ్చా"

"ఎప్పుడూ ఏదో ఒకటి చెప్తావు. చేరి నాలుగు నెల్లు కాలేదు. అపుడే పదిరోజులు మానేశావు. నీకేం? దయదల్చండమ్మా అని కాళ్ళా వేళ్ళా పడ్తావు. అక్కడ టైముకి వెళ్ళకపోతే మా ఉద్యోగం పీకి పారేస్తారు! నీ బాధలన్నీ బాకా వూది మరీ చెప్తావు. మా బాధలెవరికి చెప్పుకోవాలి? ఇక నుంచి మానేసిన రోజులన్నిటికీ జీతం కోసేస్తాను జాగర్త!"

పెద్దగా కోప్పడుతూ లోపలికొచ్చింది కాదంబరి.

"ఒంటిబిడ్డ కదమ్మా... కూసింత పెద్దోడైతే ఇట్టాంటి బాధలుండవు" బతిమాలుకుంటూ వెంట పడిచింది పనిమనిషి.

కాఫీ తీసుకుని బెడ్‌రూమ్‌లోకి వచ్చిన కాదంబరితో "గుడ్ మార్నింగ్" అన్నాడు ప్రభాత్ నవ్వుతూ.

"వెరీ బాడ్ మార్నింగ్... అయామ్ గోయింగ్ టు బి వెరీ లేట్ టుడే" ధుమ ధుమ లాడుతూ కాఫీ అతనికిచ్చి కప్‌బోర్డ్ లోంచి స్నానానికి బట్టలు తీయ సాగిందామె.

"హే... కమాన్! ఆ అమ్మాయి ప్రాబ్లెమ్స్ ఏవో చెప్పింది కదా పాపం!!"

"ప్రాబ్లెమ్స్ మైఫుట్... హు అండర్ స్టాండ్స్ మై ప్రాబ్లెమ్స్? అన్నీ వెధవ అబద్ధాలు... డబ్బు కోసం అరడజను ఇళ్ళలో పనికొప్పుకోడం... చెయ్యలేక తలో రోజు ఎగ్గొట్టడం" దఢేల్మని తలుపు మూసింది. ఆమె చాలా షార్ట్ టెంపర్డ్.

"కూల్‌డౌన్ ఐసే... మన హేమలతకి..." అతన్ని మధ్యలోనే కట్‌చేస్తూ "హాయిగా మంచం మీద పడుకుంటే ఇల్లు మేనేజ్ చేసి పెట్టేవాళ్ళుంటే నేనూ కూల్‌గానే వుంటాను..." వెటకారంగా అని బట్టలు తీసుకుని వెళ్ళిపోయిందామె.

కాఫీ కప్పు అందుకుని సిప్‌చేస్తూ భుజాలెగరేశాడు ప్రభాత్. 'హాయిగా ఇంట్లో వుండవమ్మా... సంపాయించి తెచ్చే వాడిని నేనున్నానంటే విన్పించుకోదు. ఆ జాబ్‌తో ఇంకో నిరుద్యోగి హాయిగా బతుకుతాడు. ఇంట్లో పిల్ల మీద, నా మీద అజమాయిషీ చెలాయిస్తూనే స్వేచ్ఛలేదు. స్వాతంత్ర్యం లేదు అని రోజుకి పది సార్లంటుంది! ఆ పనిమనిషి పాపం. ఆరిళ్ళలో చాకిరీచేసి తనింట్లో కూడా ఎలా సమర్థించుకుంటుందో!' అతను ఆలోచిస్తూ కాఫీ పూర్తిచేసేలోపే కాదంబరి స్నానమై వచ్చేసింది. అద్దంలో చూసి తలదువ్వుకుంటూ టైమ్ చూసుకుంది.


"మై గాడ్... నైన్ ఫిఫ్టీన్..." అని "ఐ విల్ డెఫినిట్లీ కట్ హర్ శాలరీ... చెప్పకుండా మానేసిన అన్ని రోజులకీ అంతే ఇకనించీ" కసిగా అంది.

'అబ్బ! వారానికో సెలవు రోజు. ఆ రోజు కాస్త ఇలా!' తన విసుగుని కంట్రోల్ చేసుకుంటూ "కాదంబరీ! బి కన్సిడరేట్ అయ్‌సే! మన హేమంత్‌కి వైరల్ డయేరియా వచ్చినపుడు..."

"ప్రభూ! ఇంటి విషయాలు నా కొదిలేయ్! పనిమనిషినెలా చూడాలో నాకు తెలుసు..." గది దాటుతూ "బ్రెడ్, బట్టర్ టేబుల్ మీదున్నాయి తీసుకో... వంట నేవచ్చి పూర్తి చేస్తాను. బై..." ఆటోమాటిక్ లాక్ వున్న తలుపు దగ్గరగా లాగిన చప్పుడైంది.

బద్ధకంగా లేచాడు ప్రభాత్. పిల్లలిద్దరూ పక్క ఫ్లాట్‌లో కలర్ టీ.వీ. చూడ్డానికి వెళ్ళిపోతారు ప్రతి ఆదివారం. కాదంబరి లేనపుడు పనిమనిషి ఇంట్లో పనిచేస్తుంటే అతనికి చాలా ఇబ్బందిగా వుంటుంది. లేచి గబ గబా బ్రష్ చేసుకొని బాల్కనీలోకొచ్చి పేపర్ పట్టుకున్నాడు ప్రభాత్. ఆ సాయంత్రం...

"ఊ క్విక్... త్వరగా కానీ జయంత్! ఇంకా




"ఆ పౌడరు డబ్బా ఎంత?" షాపువాణ్ణి అడిగాడో ఆసామి.
"మూడూ ముప్పావలా" సమాధాన మొచ్చింది.
"అబ్బా! ఎంత చౌక! ఈ ముప్పావలా తీసుకుని మూడు డబ్బాలివ్వండి" అన్నాడు సంతోషంగా ఆ ఆసామి.

—గొల్లపూడి శైలజ

# విలువలు

—వారణాసి నాగలక్ష్మి



హేమంత్‌ని రెడీ చెయ్యాలి..." సినిమా కోసం హడావుడి పడుతోంది కాదంబరి.

"అమ్మెప్పుడూ ఇంతే" ముద్దుగా బుంగమూతి పెట్టాడు అయిదేళ్ళ హేమంత్.

వింతగా చూస్తూ "ఏమైందిరా?" అడిగింది.

"ఎప్పుడూ క్విక్... క్విక్... ఫాస్ట్... ఫాస్ట్ అంటుంటావు అందరమ్మలూ పొద్దున్నే మంచి టిఫిన్ చేస్తే. నువ్వెప్పుడూ బ్రెడ్డూ, లేకపోతే ఇడ్లీ చేస్తావ్" కాస్త ఆగి "టీ.వీ. మమ్మీసార్ సో గుడ్..." అన్నాడు ఫిర్యాదు చేస్తున్నట్టు.

కొంచెం హర్ట్ అయినా నవ్వేస్తూ వాడినెత్తుకుని ముద్దు పెట్టుకుంది కాదంబరి.

"టీ.వీ.లో ఆలూ మట్టర్ ఔర్ బహుత్ సారీ మట్టర్' (ధ్వని అనుకరిస్తూ అని) చూసినప్పుడల్లా విడిలానే అంటాడమ్మా" తొమ్మిదేళ్ళ జయంత్ నవ్వుతూ చెప్పాడు. వింటున్న ప్రభాత్‌కి నవ్వొచ్చింది. "హేమూ! యువర్ మమ్మీ ఆల్సో ఈజ్ వేరీ గుడ్ ఆన్ ఆల్ ఆటర్ డేస్" వాడి బుగ్గలు సాగదీస్తూ అన్నాడు. వాడు బుగ్గలు పూరించి ఓ దొంగ నవ్వు నవ్వాడు. అంతా పోలో మంటూ కారెక్కారు.

అదేదో ఎవార్డ్ విన్నింగ్ మూవీ. మధ్యతరగతి ఆర్థిక సమస్యలూ, కుటుంబ కలహాల, కలతలూ మనసు కరిగేలా హృద్యంగా చిత్రీకరించారు. మధ్య మధ్యలో కాదంబరి చీబురుమాలుతో కళ్ళు అద్దుకోవడం గమనించి, నవ్వుకుని, పక్కకి వంగి ఆమె చెవిలో మెల్లిగా అడిగాడు "సినిమాల్లో కష్టాలకి మాత్రమే కన్నీళ్ళొస్తాయా కాదంబరీ?"

చురుగ్గా చూసిందామె అతనివైపు.

తెరమీద 'విశ్రాంతి' అని కన్పించగానే లేచి పిల్లల్ని తీసుకుని బయటకు వెళ్ళాడు ప్రభాత్. వెనుక సీట్లలో కన్పించిన స్నేహితురాళ్ళిద్దరితో కబుర్లలో పడింది కాదంబరి.

"ఎన్నాళ్ళోయ్ ఇలా ఫ్రెండ్స్‌తో సినిమాలు నీతి! ఎప్పట్టు ముహూర్తం?" టీజ్ చేస్తూ అడిగింది ఆ ఇద్దరిలో ఒకమ్మాయిని.

రెండో అమ్మాయి చెప్పింది. "ఎన్నాళ్ళో లేదులే... ఒక్క ఇరవై రోజులు. ఆ తర్వాత మా అంతట మేం 'సినిమా కెళ్దాం వస్తావుటోయ్?' అంటే 'సారీ! ఏమనుకోకేం!' అంటుంది."

"ఏయ్ శృతీ... పో... నీతో మాట్లాడితే చూడు..." అని "చూడు కాదంబరీ! నెల రోజుల్నించీ ఒకటే ఏడిపిస్తోంది... అవునుగాని రపు పెళ్ళి చీరల కోసం షాపింగ్‌కి వెళ్తున్నాం... సెలెక్షన్‌కి కొంచెం సాయం రాకూడదూ.. సరదాగా?" అడిగింది నీతి.

"రేపా? వర్కింగ్ డే కదా! షాపింగ్ అంటే నాకు సరదానే అనుకో... అయినా ఎన్నింటికేమిటి?"

"హాఫ్‌డే లీవు పెట్టేద్దూ"

"అమ్మో! లీవులసలే తక్కువున్నాయి. అసలు ఎన్నింటికో చెప్పు."

"పగలైతేనే రంగులు బాగా కన్పిస్తాయి. భోజనం అయాక వెళ్దామనుకుంటున్నాం. అమ్మా, నేమా, శృతీ... పెళ్ళి పన్లకి ముగ్గురు వెళ్ళడం మంచిది కాదంటోంది అమ్మ..."

"అవునులే... సరే... వీలుపడితే చూస్తాను. పదకొండు దాకా వెయిట్ చెయ్యండి. రాకపోతే వీలుకాలేదని అర్థం చేసుకో ఓకే?"

వాళ్ళు తర్జన భర్జనల్లో వుండగానే మళ్ళీ సినిమా మొదలైంది. కాదంబరి మనసంతా పెళ్ళి షాపింగ్ మీదకు పోయింది. ఎంత సరదాగా వుంటుంది! అందులోనూ నీతి, శృతిలు మంచి ఉత్సాహం వున్నవాళ్ళు! జోవియల్‌గా వుంటారు! బాగా ఎంజాయ్ చెయ్యొచ్చు వాళ్ళ కంపెనీ. ఎన్నాళ్ళైందో అలా ఫ్రెండ్స్‌తో కేర్ ఫ్రీగా తిరిగి. తను కూడా కొంచెం షాపింగ్ చెయ్యాల్సి వుంది. ఎప్పటికప్పుడే వాయిదా వేస్తూ వస్తోంది ఒక్కర్తే వెళ్ళలేక! ఎలా అయినా వెళ్ళాల్సిందే! మనసులో నిశ్చయించుకుంది కాదంబరి.

* * * *

బ్రైవ్ చూసుకుని లేచి నించుంది కాదంబరి. అపుడే పదిన్నర. మేనేజర్ సీటు వైపు నడిచింది. ఏం చెప్పాలో ముందే నిర్ణయించుకుని.

కనుబొమలెత్తి 'ఏమిటి?' అన్నట్టు పలకరింపుగా నవ్వాడు మేనేజర్. అందరితో సరదాగా ఫ్రిక్షన్ లేకుండా వుండడం అతని స్వభావం.

"కొంచెం పర్మిషన్ కావాలండి. మా చిన్న వాడికి వంట్లో బాలేదు... త్వరగా వెళ్ళిపోతాను... లంచ్ బ్రేక్ తర్వాత వస్తాను."

"ఓహ్! కస్టమర్స్ కొంచెం హెవీగానే వున్నారే... సర్లేండి. వేరే ఎవర్నైనా పంపిస్తాలెండి మీ సీటుకి పిల్లాడికి వంట్లో బాలేకపోతే వెళ్ళకుండా ఎలా? లంచ్ తర్వాత వచ్చేస్తారుగా? లేకపోతే హాఫ్‌డే పెడతారా?"

"అబ్బే లేదండి" లీవ్స్ ఆట్టే లేవు. పిల్లలతో ఎపుడు ఏ అవసరం పడుతుందో! లంచ్ తర్వాత మంచి వర్క్ చేస్తాను. ఇప్పుడే... ఓటూ అవర్స్ కోసం..." కృతజ్ఞతగా అతన్ని చూసి గబ గబా బాగ్ తీసుకుని ఎదురుగా స్టాప్‌లో ఆగివున్న బస్ వైపు పరుగెట్టింది కాదంబరి. షాపింగ్ గురించి ఎక్సైట్ అయిపోతూ.